# ఛానెల్ - ఛానెల్

- ప్రఫుల్లచంద్ర

**ఆరోగ్య నర్సింగ్‌హోంలో డాక్టర్లు బిజీ. క్యాషియర్ బిజీ. ఊపిరి పీల్చుకోవడమే మరచినట్లు అందరూ బిజీ...బిజీ! ఉదయం ఎనిమిదింటికి నర్సింగ్‌హోంలో అడుగుపెట్టిన డాక్టర్ గౌతమ్ రోగుల్ని పరీక్షిస్తూ వార్డుల్లో రౌండ్స్ తిరుగుతూ ఎక్స్‌రేలు పరీక్షిస్తూ, కేస్‌షీట్లు సమీక్షిస్తూ క్షణం తీరిక లేకుండా సాయంకాలంవరకూ పనిచేసి ప్రోగ్రాం జ్ఞాపకం రాగా ఇక ఇంటికి పోదామనుకునే సమయంలో అర్జంట్ కేస్.**

**సినిమా ప్రోగ్రాం గోవిందా! అలాగని ఇంటికి ఫోన్ చేస్తే భార్యకు కోపం వచ్చేసింది. అయినా తప్పదు. డాక్టర్ల జీవితమే అంత.**

గంగకి కడుపునొప్పి. వారం పదిరోజులుగా వస్తూ పోతూ ఉంది. ఈ రోజు భరించలేని నొప్పితో బాధపడుతోంది.

నాలుగునెలల క్రితం రాఘవ ఆసుపత్రిలో ఆపరేషన్ చేసారుట. కడుపునొప్పి తగ్గినట్టే తగ్గి మళ్లీ తిరగబెడితే గౌతమ్ హస్తవాసి మంచిదని తెలిసి ఇక్కడకు తీసుకువచ్చారట. గంగ తల్లి రంగమ్మ ఏడుస్తోంది. గంగ భర్త నారాయుడు కొయ్యబారి నిల్చున్నాడు.

పరీక్షలు జరిపించి రిపోర్ట్స్ చూస్తూ గంభీరంగా ఉండిపోయాడు గౌతమ్. పరిస్థితి సీరియస్‌గానే ఉంది. మళ్లీ ఆపరేషన్ చేయాల్సి వుంటుంది.

"ఏం బాబూ... ఏమిటి?" ఆత్రంగా అడిగింది రంగమ్మ.

"ఆపరేషన్ చేయకపోతే ప్రమాదమే. అలాగని ఆపరేషన్ చేసినా గ్యారంటీ లేదు. రక్తపోటు ఎక్కువగా ఉంది. రెండునెలల ముందుగా తీసుకువస్తే బాగుండేది.

రంగమ్మ శోకాలు మొదలుపెట్టింది. బ్రతుకు పంచుకున్న భార్యని ఆఖరు క్షణాల్లో వైద్యసాయం అందించకుండా వదిలేయడం న్యాయంగా తోచలేదు నారాయుడుకి.

"ఏమైతే అదయింది. ఆపరేషన్ చేయండి" అని సంతకాలు పెట్టేసాడు.

డాక్టర్ గౌతమ్ ఆపరేషన్ చేసాడు.

దిగ్భ్రాంతికరంగా గంగ పొట్టలోంచి చేతిగుడ్డ బయటపడింది. గతంలో డాక్టర్ రాఘవ ఆపరేషన్ చేసినప్పుడు ఆ బట్ట లోపలే ఉండిపోయింది. అదే ప్రస్తుత కడుపునొప్పికి, తీవ్ర రక్తపోటుకి కారణం. అయితే గౌతమ్ ఎంత ప్రయత్నించినా రక్తస్రావం ఆగలేదు. రాత్రంతా గంగ మృత్యువుతో పోరాడుతూనే వుంది. గౌతమ్ చేయగలిగినంతా చేస్తూనే వున్నాడు. చివరకు తెల్లవారుతుండగా గంగ బ్రతుకు తెల్లారిపోయింది.

★★★

నిస్త్రాణగా ఇంటికెళ్లి కాసేపు రిలాక్స్ అయి ఎనిమిదికల్లా గౌతమ్ ఆసుపత్రికొచ్చేసరికి అక్కడంతా గందరగోళం.

గేటువద్ద సుమారు పాతికమంది గుమిగూడి నినాదాలు చేస్తున్నారు.

'డాక్టర్ల అలసత్వం నశించాలి', 'న్యాయ విచారణకు ఆదేశించాలి', 'పరిహారం చెల్లించాలి'

గౌతమ్ కారు గేటును సమీపించగానే నినాదాల జోరు హెచ్చింది. గుంపు లీడర్ వీరయ్య అనుచరుల్ని ప్రోత్సహిస్తూ మహా ఉత్సాహంగా అరుస్తున్నాడు.

గేటు పక్కనే గంగ శవం. దాని ప్రక్కనే ఏడుస్తూ రంగమ్మ, నారాయుడూ. గౌతమ్‌ని చూస్తూనే వాళ్లు తలలు వంచుకున్నారు.

ఏదో అనుకున్నాడుగానీ ఈ ఆందోళన తనకు వ్యతిరేకంగానే అని గ్రహించిన గౌతమ్ మనసు చివుక్కుమంది. నెమ్మదిగా కారుని లోనికి పోనిచ్చి పార్క్‌చేసి దిగగానే అదంతా చిత్రీకరిస్తున్న టీవీ ఛానల్స్‌వాళ్ళు చుట్టుముట్టి ప్రశ్నలవర్షం కురిపించారు. ఫోయర్ వైపు చకచకా నడుస్తూ జరిగినదంతా చెప్పాడు గౌతమ్. టీవీవాళ్లని సెక్యూరిటీ అక్కడే ఆపివేయగా గౌతమ్ లోనికి వెళ్లాడు.

కాన్ఫరెన్స్ హాలులో సమావేశం అయిన డాక్టర్లతో ఏదో చెబుతున్న ఎండి రెడ్డి అతని రాక చూసి మౌనం వహించాడు. వాళ్లేం చర్చిస్తున్నారో గ్రహించిన గౌతమ్ మొదట వరస ఖాళీ కుర్చీలో కూర్చున్నాడు.

ఐదారునెలల క్రితం మరో డాక్టర్‌వల్ల ఇలాంటి సమస్యే ఎదురైతే డాక్టర్లంతా చందా వేసుకుని ఇదే వీరయ్యకి పాతికవేలు పడేసి సమస్య నుంచి బయటపడ్డారు. ఇప్పుడు కూడా చందా విషయమే చర్చ ఎవరెంత ఇవ్వాలని.

"నా తప్పు ఏమీలేదు. నావైపు ఆడియో, వీడియో సాక్ష్యాలున్నాయి. వాళ్ళు కోర్టుకెళ్లినా మనదే గెలుపు. గంగ మరణించిందని చెప్పినప్పుడు రంగమ్మ, నారాయుడు విధి లిఖితం అని సరిపెట్టుకున్నారు. కానీ నన్ను నిందించలేదు. వీరయ్య వీళ్లని రెచ్చగొట్టినట్టున్నాడు. ఏ ఆస్పత్రిలో ఎవరు మరణించినా రగడ చేసి డబ్బు గుంజడం అతనికొక వ్యాపారం అయింది. అతడి బ్లాక్ మెయిలింగ్‌కి లొంగిపోయి గతంలో డబ్బిచ్చి పొరపాటు చేసాం. ఇప్పుడు మళ్లీ ఆ పొరపాటు చేయవద్దు" దృఢంగా అన్నాడు గౌతమ్.

అయితే ఎండి రెడ్డి జుట్టుతోపాటు అనుభవం కూడా పండినవాడు. వీరయ్యకి డబ్బిచ్చేస్తే వేలతో పోతుంది. లేకుంటే వాళ్ళు చేసే విధ్వంసానికి లక్షలు పోతాయి. పైగా ఆ విధ్వంసాన్ని టీవీలో చూపిస్తే ఆస్పత్రి ఇమేజ్ డామేజ్ అవుతుంది.

ఒకప్రక్క తర్జనభర్జనలు జరుగుతూ ఉండగానే వీరయ్య లోపలికి వచ్చేసి యండీగారి పక్కన కూర్చున్నాడు. కాన్ఫరెన్స్ మధ్యలో ఎవ్వరైనా వస్తే చిరాకు పడిపోయే ఆయన ఇప్పుడు కిమ్మనలేదు. డాక్టర్ల పరిస్థితీ అంతే.

"ఏం డాక్టర్లూ! బేరం కుదరలేదా? తొందరగా తేల్చండి. లేకుంటే మావాళ్ళు ఊరుకోరు" వెకిలిగా నవ్వుతూ అన్నాడు వీరయ్య.

తారుడబ్బా ఆకారం, ముతక బట్టలు, రేగిన జుట్టు, గారపళ్ళు, చెంచాడు సంస్కారం కూడాలేని మృగంలా ఉన్నాడు వీరయ్య. అతని పొగరును సహించలేని గౌతమ్ "ఒక్క రూపాయికూడా ఇవ్వం. ఏం చేసుకుంటావో చేసుకో ఫో" అనేసి విసురుగా వార్డ్‌లో రౌండ్స్‌కి వెళ్లిపోయాడు.

"అంతేనా! ఆ మాట ఖాయమేనా?" ఖస్సుమన్నాడు వీరయ్య.

"అబ్బెబ్బే... అదేం కాదు. తన వాటా చందా ఇవ్వనంటున్నాడు. అంతే. మేం ఇస్తాంగా పాతిక వేలు" కంగారు పడిపోయాడు యండీ.

"కుదర్దు. లక్ష ఇవ్వాల్సిందే. పావుగంటలో తేల్చి చెప్పండి. లేకుంటే..." వాక్యం పూర్తి చేయకుండానే అగ్గిమీద గుగ్గిలంలా వెళ్లిపోయాడు వీరయ్య. అతడు చెప్పినదానికన్నా చెప్పకుండా వదిలేసిందే యండీని వణికించింది.


బయట నినాదాల జోరు హెచ్చి గాజు తలుపులు భళ్ళుభళ్ళుమంటున్నాయి. ఇదంతా గౌతమ్ వల్లనే. అతడలా విసురుగా మాట్లాడకపోతే పాతికవేలతో సరిపోయేది. ఇప్పుడు లక్ష. యండీ హడావుడిగా వెళ్లి వీరయ్యను పిలిచి లక్ష ఇవ్వడానికి ఒప్పుకుని మళ్లీ కాన్ఫరెన్స్ హాలులోకి వచ్చాడు.

"గతంలో మాదిరిగా మేము పాతికవేలే ఇస్తాం. మిగిలింది మీరూ, గౌతమ్ భరించండి" ఖచ్చితంగా చెప్పేసి వెళ్లిపోయారు డాక్టర్లు. అప్పుడే వార్డునుంచి లోనికి వచ్చిన గౌతమ్ "కేసు పెట్టుకోనివ్వండి. నా నిర్దోషిత్వం నిరూపించుకుంటాను. అంతేగానీ ఒక్క రూపాయి కూడా చందా ఇవ్వను" మొండికేసాడు.

దాంతో గౌతమ్ ఆవేశానికీ, యండీ అనుభవానికీ ఘర్షణ.

రాజీనామా కాగితం బరబరా రాసి పారేసి గౌతమ్ బయటకొచ్చి పార్కింగ్‌లో చూస్తే తన కారు అద్దాలు విరిగిపోయి, కారు సొట్టలు పడి వుంది. వీరయ్య ముఠా అతనిని చూస్తూనే వెకిలిగా నవ్వారు.

ఎవరో విసిరిన రాయి గౌతమ్ నుదుట తగిలి రక్తం బొటబొటా కారింది. అతడు నిశ్శబ్దంగా కారులో కూర్చున్నాడు. అదృష్టవశాత్తూ ఇంజన్ స్టార్ అయి కారు బయలుదేరి గేటు దాటింది.



అక్కడింకా శవంవద్ద బిక్కచచ్చిన పక్షుల్లాగా తలలు వంచుకుని నిలబడి వున్నారు రంగమ్మ, నారాయుడు. వాళ్లవైపోసారి చూసి కారు వేగం పెంచాడు గౌతమ్. అతని హృదయం అల్లకల్లోలంగా ఉంది. మరణం ఎవరికైనా బాధాకరమే. కానీ గంగ మరణానికి కారణం తను కాదు. గత ఆపరేషన్‌లో చేతి బట్ట వదిలేసిన డాక్టర్ రాఘవ. గంగ ప్రాణాలు కాపాడడానికి తనెంతగా ప్రయత్నించాడో రంగమ్మకీ, నారాయడుకీ తెలుసు. అయినా వాళ్లతోపాటు ఛానల్స్ వాళ్లు కూడా వీరయ్య చేతిలో కీలుబొమ్మలు అవడమే అసలు దురదృష్టం.

గౌతమ్‌కి రాయి తగిలి రక్తం కారడంతో సైలెంట్ అయిపోయిన వీరయ్య అనుచరులు కారు కనుమరుగు కాగానే గొల్లున నవ్వేసారు.

"వాడినలా వదిలేస్తే అలాంటివాళ్ళు వందమంది తయ్యారై మన ఫీజు ఎగగొట్టేస్తారు గురూ. కేసు పెట్టి మూడు చెరువుల నీళ్ళు తాగిద్దాం" పనీపాటా లేక మాసిన కోటుతో కాలక్షేపం చేస్తున్న ఒక కుర్ర లాయర్ వీరయ్యకి సలహా ఇచ్చాడు.

## భలే బర్త్‌డే

వారింట్లో ఒక బర్త్‌డే రోజు కేక్‌పై ముగ్గురు పేర్లుంటాయి. అతిధుల ముందు ఆనందంగా ఆ కుటుంబ సభ్యులందరూ పాటల హోరులో ఆనందంగా కేక్ కట్ చేస్తారు. ఆ కుటుంబంలో మొత్తం సభ్యుల సంఖ్య మూడు. ఆ ఇంటి యజమాని సుజాన్, యజమానురాలి పేరు గ్రేసో. ఆ దంపతుల ఏకైక పుత్రరత్నం మాక్స్‌వెల్. విశేషమేమిటంటే వారు ముగ్గురూ ఒకే తేదీన జన్మించారు. కాకపోతే జన్మించిన సమయాలు వేరు వేరు. ఇలాంటి అద్భుత సంఘటనలు చాలా అరుదుగా జరుగుతుంటాయి.

## సమాధుల పక్కన అందమైన హోటల్

చిలీ దేశంలో శాంటియాగో నగరంలో ఓ మేధావి ఏకంగా సమాధుల ప్రక్కనే ఒక రెస్టారెంట్‌ను ప్రారంభించాడు. అక్కడ జరిగే మృతదేహ ఖననాలను చూస్తూ, చావు బ్రతుకుల గురించి ఆలోచిస్తూ రెస్టారెంట్‌లో వేడి వేడి ఆహార పదార్థాలు, చల్లని పానీయాలు సేవిస్తున్నారట. అదీకాక సమాధులవద్దకు మృతదేహంతోపాటు ఊరేగింపుగా వచ్చే వారికి ఆహార పానీయాలు, కాస్తంత విశ్రాంతి లభించే అవకాశం లేక నానా అవస్థలు పడుతున్నారు. 'అసలే ఆత్మీయులు పోయారన్న బాధతో కుమిలిపోయే వారికి ఆకలి బాధ కూడా జతకూడితే ఎంత కష్టమో! అందుకే సమాధుల సరసన నేను హోటల్ ప్రారంభించాను' అంటున్నాడు ఆ హోటల్ యజమాని పాల్. 'బాధలో వున్నవారికి నా వంతు సహాయం అందించాలన్నదే నా ఆశయం తప్ప వారిని దోచుకోవడం కాదు' అంటున్నాడీయన.

-భుక్యా గోపీనాయక్




"వీళ్ళు డాక్టర్లా? రాక్షసులా? మానవత్వం మరచిన డాక్టర్లు" లాంటి సంచలన వ్యాఖ్యలతో న్యూస్ ఛానల్స్, పత్రికలు రెండుమూడురోజులు హంగామా చేసారు వార్త పాతబడిపోయింది. అందరూ మరచిపోయారు.

★★★

రెండేళ్ళు గడిచిపోయాయి.

ఈ రెండేళ్లల్లో దేశంలో రోగాలు పెరిగాయి. నగరాల్లో కార్పొరేట్ ఆసుపత్రుల సంఖ్య, రోగుల సంఖ్యా పెరిగాయి. ఒకవైపు డాక్టర్లు వృద్ధి చెందితే, మరోవైపు వీరయ్యలు వర్ధిల్లారు. అయితే మరో విచిత్రమూ విస్తరించింది. మధ్య తరగతి ప్రజలు ఖర్చులు భరించలేక నగరాల్లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు వెళ్లడం మానేసారు. వాళ్లని ఆకర్షించడానికి నగరాలకు దూరంగా ప్రశాంత వాతావరణంలో సకల సదుపాయాలతో చిన్న ఆస్పత్రులు వెలిసాయి. నగరం నుంచి ఫ్రీ బస్సులు, మెరుగైన వైద్యం, తక్కువ ఖర్చుతో ఇవి మధ్య తరగతి ప్రజల్ని బాగా ఆకట్టుకున్నాయి. అలాంటి చిన్న ఆస్పత్రిలో ఒక అద్భుతం జరిగింది. అద్భుతం ప్రపంచానికి తెలిసేదే కాదు, ఒక విదేశీ ఛానల్ ప్రత్యేక కథనం ప్రసారం చేయకపోతే.

వైద్యరంగంలో వస్తున్న మార్పుల్ని ఆసుపత్రులలో లభిస్తున్న సీరియల్‌గా చూపిస్తూ మన దేశానికి వచ్చిన విదేశీ ఛానల్ బృందం నగరాల్లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఒకటొకటిగా కవర్ చేస్తూ చిన్న ఆసుపత్రుల వైపు దృష్టి సారించింది.

"ఓపెన్ హార్ట్ సర్జరీ కావాలా? కిడ్నీ మార్పిడి చేయించుకోవాలా? తెగిపడిన చేతిని మళ్లీ శరీరానికి అతికించుకోవాలా? అయితే మీరు అమెరికా, ఇంగ్లాండ్, జపాన్, జర్మనీలకు వెళ్లి డబ్బు తగలేసుకోనక్కర్లేదు. ఇండియాకు వెళ్లండి...అవును నిజమే ఇండియా వెళ్లండి.

పాశ్చాత్య దేశాల్లో భారత్ అంటే ఒక ఇమేజ్ ఉండిపోయింది మహారాజులు, సన్యాసులు, ముష్టివాళ్ళు, ఏనుగులు, పల్లకీలూ ఉండే దేశం అనీ. కానీ ఇప్పుడా ఇమేజ్ ఎంతమాత్రం చెల్లదు. ఐటీ, వైద్య, వ్యాపార, పరిశోధనా రంగాల్లో భారతీయులు పాశ్చాత్యులను సవాల్ చేసే స్థాయికి ఎదిగారు. పాశ్చాత్య దేశాల్లో మీకు లభ్యమయ్యే స్థాయిలో వైద్య సదుపాయాలు భారత్‌లోనూ లభ్యం అవుతాయి. అదీ నాలుగోవంతు ఖర్చులోనే. ఔను నిజం!

విశాఖపట్నానికి సమీప గ్రామంలో జీవనజ్యోతి ఆస్పత్రిలో ఈమధ్య ఒక అద్భుతం జరిగింది. పిరుదుల నుంచి మెడ వరకు వీపులు అతుక్కుపోయి పుట్టిన ఇద్దరు బిడ్డల్ని వేరు చేసే ఆపరేషన్ డాక్టర్ రాజ్ ఆధ్వర్యంలో జరిగింది. రెండు నెలల వయస్సున్న దూదిలాంటి మెత్తటి శరీరాల్ని విడదీసి వెంట్రుక వాసిలో వున్న రక్తనాళాన్ని కలిపి కుట్టడానికి ఎంతో సమయస్ఫూర్తి, మరెంతో నైపుణ్యం అవసరం. ఒక చిన్న ఆసుపత్రిలో విదేశీ నైపుణ్యానికి తీసిపోకుండా డాక్టర్ రాజ్ నిర్వహించిన ఆపరేషన్‌కి ఖర్చెంతో తెలుసా? డాలర్లలో చెప్పాలంటే రెండువేలు. ఇదే ఆపరేషన్ అమెరికాలో చేయాలంటే ఖర్చు లక్ష" అని వివరించి డాక్టర్ రాజ్‌ని పరిచయం చేసి ఆపరేషన్ చేసిన విధానాన్ని చూపించారు ఆ ఛానల్‌లో.

ఆ కథనం చూసి దేశవాళీ ఛానల్స్ వాళ్ళు ఆసుపత్రిలో గుమిగూడి ఇంటర్వ్యూ కావాలన్నారు.

ఎక్స్‌రేలు చూస్తూ, రిపోర్టులు రాస్తూ నర్సులకు సూచనలిస్తూ బిజీగా ఉన్న డాక్టర్ రాజ్ "మీకు వీరయ్యలూ, వీరప్పన్‌లు హీరోలు కదా. నన్ను వదిలేయండి" అన్నాడు సన్నగా నవ్వుతూ.

ఛానల్స్ వాళ్ళు బ్రతిమాలడం మొదలుపెట్టారు.

పెండింగ్ పని చకచకా పూర్తి చేసి పదినిముషాలపాటు ఎవరినీ తన గదిలోకి పంపవద్దని చెప్పి ఛానల్స్ సిబ్బందివైపు చూసాడు.

"వాస్తవాల్ని బయటపెట్టడం ఛానల్స్ బాధ్యత. మీరు ప్రజాహితం కోసం

ాటుపడాలిగానీ సంచలనాల కోసం కాదు. మీ అతి ధోరణివల్ల నిజాయితీప ులకు సమస్యలు రాకూడదు. అవునా?'' గంభీరంగా అడిగాడు.

ఈ ఉపోద్ఘాతం ఎందుకో అర్థం కాకపోయినా తలలు ఊపారందరూ.

"ఒక అమ్మాయిని రేప్ చేసి హత్యకు పాల్పడిన ధనుంజయ్‌ని, అతనిని ురి తీయవలసిన తలారిని హీరోలుగా చేసి మీరు ప్రసారం చేసిన కథనాలవల్ల ురి ఆట ఆడుకుని నలుగురు పిల్లలు చనిపోయారు. తలారి ఉరితాడు ుక్కల్ని అమ్ముకుంటే ప్రజలు ఎగబడి కొన్నారు. మీ ప్రసారాలతో నిజంగా ారో అయిపోయామనుకుని తలారి ఎన్నికల్లో నిలబడి ప్రజాసేవ చేసేస్తా ునే స్థాయికి ఎదిగిపోయాడు. హంతకుడిని, తలారిని హీరోలుగా చేసిన మీరు చనిపోయిన అమ్మాయి గురించి ఒక్క ముక్కా చెప్పలేదు. ఆమె తల్లిదండ్రుల ్యథను చూపించడానికి మీకు తీరికే చిక్కలేదు'' ఖంగుమంది రాజ్ స్వరం.

ఈ అనూహ్య దాడికి విస్తుపోయారు ఛానల్స్‌వాళ్ళు.

"కంచిస్వామి అరెస్టు విషయంలోనూ, రెండేళ్లక్రితం విశాఖ ఆరోగ్య నర్సిం ిహోంపై దాడి విషయంలోనూ మీరు సంచలనానికే ప్రాముఖ్యత ఇచ్చారు ాని నిజానిజాల్ని పట్టించుకోలేదు''

ఆ నిందారోపణకు టీవీవాళ్లకు కోపం వచ్చింది కాబోలు "తన వాదన విని ించుకునేందుకు డాక్టర్ గౌతమ్‌కి అవకాశం ఇచ్చాం కదా'' అన్నారు.

"ఔను ఇచ్చారు. వీరయ్య ఆర్భాటానికి పావుగంట, వృత్తి నిబద్ధతలేని ాక్టర్ల నిర్లక్ష్యాన్ని తిట్టిపోసేందుకు యాంకర్‌కి ఐదు నిముషాలు, డాక్టర్ సంజా ుషీకి రెండు నిముషాలు'' వెటకారంగా అన్నాడు రాజ్.

క్షణం తరువాత "మీ నిర్వాకానికి గౌతమ్ ఉద్యోగం మానేసి ఆరునెలలు ఇంట్లో ఖాళీగా కూర్చున్నాడు. కోర్టులో కేసు హియరింగ్‌కి వచ్చింది. అదే సమయంలో బస్టాండ్‌లో ఎవరో బస్సులు తగలబెడుతుంటే ఛానల్స్‌వాళ్ళు అక్కడికి వెళ్లారుగానీ కోర్టుకి వెళ్లలేదు. గౌతమ్ తన నిజాయితీని నిరూపించు కున్నాడు. వీరయ్య కోర్టుకు రాకపోవడంతో రంగమ్మ, నారాయుడూ డాక్టర్ గారి తప్పేమీలేదని, ఆస్పత్రి నుంచి లక్ష రూపాయలు గుంజిన వీరయ్య తమకు పదివేలే ఇచ్చాడని నిజం చెప్పి కేసు ఉపసంహరించుకున్నారు. మర్నా డైనా కేసు ఏమయిందని ఛానల్స్ పట్టించుకోలేదు. ఇదేమీ మీ వృత్తి నిబద్ధత? మీరా ఇతరుల నిబద్ధతని ప్రశ్నించేది? ఇప్పుడు చెప్పండి. మీలాంటివాళ్లకు నేనెందుకు ఇంటర్వ్యూ ఇవ్వాలి?'' గట్టిగానే అడిగాడు రాజ్.

"ఆ డాక్టర్ విషయంలో పొరపాటు జరిగినా మీ గురించి పాజిటివ్‌గా చెప్ప డానికే వచ్చాం కదా'' నచ్చ చెప్పడానికి ప్రయత్నించారు టీవీ ఛానల్స్ వాళ్లు.

"ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిన మీరు నన్ను పొగిడినా డబ్బిచ్చి పొగి డించుకున్నావంటారు. నా పేషెంట్స్ యొక్క మౌత్ పబ్లిసిటీ నాకు చాలు'' అన్నాడు డాక్టర్ రాజ్.

అంతలో "డాక్టర్‌గారూ...డాక్టర్‌గారూ...'' అని అరుస్తూ గుమ్మం వద్ద నున్న బోయ్‌ని తోసుకుని హడావుడిగా గదిలో అడుగుపెట్టిన వీరయ్య అక్కడ టీవీ సిబ్బందినీ, ముఖ్యంగా డాక్టర్ రాజ్‌ని చూసి ఖంగుతిన్నట్లు ఓ క్షణం నిల బడిపోయాడు.

"మీరూ...మీరూ... డాక్టర్ గౌతమ్‌కదూ'' అనుమానంగా అడిగాడు.

"నీ జ్ఞాపకశక్తి అమోఘం వీరయ్యా. టీవీవాళ్లకంటే తమరే నయం. తమ దయవల్ల రెండేళ్లక్రితం విశాఖలో పరువు ప్రతిష్ఠలు కోల్పోయి గౌతమ్ అనే పేరు వదులుకుని ఇక్కడ కొత్త జీవితం నిర్మించుకున్న డాక్టర్ రాజ్ నేనే. నీకు తెలుసో తెలియదో నా పూర్తి పేరు గౌతమ్‌రాజ్. ఏం ఇలా వచ్చారు? డాక్టర్లను వేధించి డబ్బు గుంజడానికి ఇక్కడ బ్రాంచి ప్రారంభించావా?'' వెటకారంగా అడిగాడు రాజ్. అవసరం తనది కాబట్టి ఆ వెటకారాన్ని దిగమింగాడు వీరయ్య. ఈయన్ని ఎక్కడో చూసినట్టుందే అని లోలోనే మదనపడిన ఛానల్స్ వాళ్లు అప్పటికి గుర్తించారు గౌతమ్, రాజ్ ఒక్కరేనని.

"డాక్టర్‌గారూ! నా భార్య చావుబతుకుల మధ్య అల్లాడుతోంది. ఆపరేషన్ చేయాలంటున్నారు. తమ హస్తవాసి మంచిదని తెలిసి విశాఖపట్నం నుంచి ఇంత దూరం వచ్చాం. తమరే ఆపరేషన్ చేసి పుణ్యం కట్టుకోవాలి'' బ్రతిమిలా డాడు వీరయ్య.

"రోగుల్ని పట్టించుకోని రాక్షసుడిని, మానవత్వం లేని దానవుడిని. ఇక్కడి కెందుకు వచ్చావు? మీ కులంవాడు డాక్టర్ రాఘవ వద్దకు వెళ్లలేకపోయారా?'' నిర్లక్ష్యంగా అన్నాడు రాజ్.


కన్నీరు మున్నీరవుతూ ఠక్కున డాక్టర్ కాళ్లమీద పడ్డాడు వీరయ్య.

"బాబ్బాబూ! అలా అనకండి. నా భార్యని కాపాడండి''

శత్రువైనా, మిత్రుడైనా రోగి తరపున మృత్యువుతో పోరాడడమే వైద్యుని ప్రథమ కర్తవ్యం అని నమ్మిన డాక్టర్ రాజ్ ఇంకేమాత్రం ఆలస్యం చేయకుండా చటుక్కున కుర్చీలోంచి లేచాడు.

అలాగే బొమ్మల్లా ఉండిపోయారు టీవీ సిబ్బంది.

★



## కెరీర్‌కి బ్రేక్

'సర్కార్' చిత్రంలో అద్భుతమైన నటనకి అందరి ప్రశంసలు అందు కున్న అభిషేక్‌బచ్చన్ ఇప్పుడు వరుస అవకాశాలతో ఉక్కిరిబిక్కిరి అవుతు న్నాడు. స్టార్ ప్రొడ్యూసర్స్, దర్శకులు ఇతనితో కలిసి సినిమాలు తీయడా నికి ముందుకు వస్తున్నట్టు ఇండస్ట్రీ వర్గాల కథనం. అయితే మంచి కథ, తన పాత్రకున్న ప్రాధాన్యతని దృష్టిలో పెట్టుకుని ఎంపిక చేసుకుంటానని చెబుతున్నాడు బిగ్‌బి తనయుడు. అలాంటి ఎంపిక అభిషేక్‌కి హాట్రిక్ విజ యాల్ని తెచ్చిపెడుతుందేమో చూడాలి మరి!

